భారత సర్వోన్నత న్యాయస్థానం

వి. వి. ఆర్. ఎన్. ఎం.సుబ్బయ్య చెట్టియార్

వెర్సెస్

కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ టాక్స్, మద్రాస్.

తీర్పు తేదీ: 21 డిసెంబర్, 1950

(గౌరవ న్యాయమూర్తులు సయ్యద్‌ఫజల్ అలీ, ముఖర్జీయ మరియు చంద్రశేఖర అయ్యర్)

భారతీయ ఆదాయపు పన్ను చట్టం (XI ఆఫ్ 1922), సెక్షన్.4A(బి) – హిందూ అవిభక్త కుటుంబం– నివాసం – ప్రమాణాలు – అప్పుడప్పుడు భారతదేశానికి వచ్చి కుటుంబ వ్యవహారాలను చూసుకోవడము, దాని యొక్క ప్రభావం –రుజువు చేయవలసిన బాధ్యత –" నియంత్రణ మరియు నిర్వహణ ", "ఉండటము ", "పూర్తిగా" మరియు "వ్యవహారములు", వీని యొక్క అర్థము.

సెక్షన్ 4ఏ (బి) లో ఉపయోగింపబడిన పదములు చూపునది: (i) మామూలుగా ఒక హిందూ అవిభక్త కుటుంబము పన్ను విధించాల్సిన భూ పరిధిలోనే నివాసం కలిగి ఉంటుంది , కానీ కేసు ఈ నిబంధన యొక్క ఉత్తర భాగములోనికి తీసుకొని రాబడినట్లైతే ఈ పురోభావన వర్తించదు , (ii) "వ్యవహారములు" అనే పదానికి అర్థం, ఆదాయపు పన్ను చట్టమునకు సంబంధించిన వ్యవహారములు మరియు ఆదాయమునకు కొంతైనా సంబంధము కలిగినవి , అని , (iii) ఈ కేసు *మినహాయింపు* పరిధిలోకి వస్తుందా, అన్న ప్రశ్న నిర్ధేశము యొక్క స్థానము మరియు కుటుంబ వ్యవహార నియంత్రణ బ్రిటిష్ ఇండియా లోపల ఉన్నవా లేదా వెలుపలనా అన్న దానిపై ఆధారపడి ఉంటుంది, మరియు (iv) (నిర్ధేశము)లోని తదుపరి భాగములో చెప్పబడిన *మినహాయింపు*లోనికి అతని కేసును తేగలిగిన వాస్తవాలను రుజువు చేసే బాధ్యతమదింపుదారునిదే.

కొన్నిసార్లు "శిరస్సు మరియు మేధస్సు" గా పిలువబడే నియంత్రణ మరియు నిర్దేశాధికారాన్ని "నియంత్రణ మరియు నిర్వహణ" అన్న ఆదాయపు పన్ను చట్టములోని సెక్షన్ 4ఏ(బి) లోని వ్యక్తీకరణ సూచిస్తున్నది; ఒక ప్రత్యేకమైన ప్రదేశము నుండి కొంత స్థిరత్వపు స్థాయితో అటువంటి అధికార నిర్వహణను "ఉండుట (situated)" అనేది సూచిస్తుంది; మరియు అటువంటి అధికారము యొక్క స్థానము రెండు ప్రత్యేకమైన మరియు వేర్వేరు ప్రదేశముల మధ్య విభజింపబడడాన్నీ, మరియు ఒక హిందూ అవిభక్త కుటుంబము కార్పొరేషన్ మాదిరిగానే ఒకదాని కంటే ఎక్కువ నివాసము కలిగి ఉండడాన్నీ "పూర్తిగా (wholly)" అనేది గుర్తిస్తున్నట్లుగా ఉన్నది.

ఒక హిందూ అవిభక్త కుటుంబంయొక్క కర్త అతని భార్య పిల్లలతో కలిసి సిలోన్ లో నివసిస్తూ అక్కడే తన వ్యాపారాన్ని కొనసాగించినారు, అది వారి స్థిర నివాసము అయినది. అతడు బ్రిటిష్ ఇండియాలో కొన్ని స్థిరాస్తులకు, ఒక ఇంటికి మరియు కొన్ని పెట్టుబడులకు యజమాని అయి ఉన్నారు. ప్రస్తుత గణన సంవత్సరములో అతడు బ్రిటిష్ ఇండియాకు వచ్చి మొత్తం 101 రోజుల అయ్యే పలు కాలవ్యవధులలో ఇక్కడ నివసించినారు మరియు అతడు బ్రిటిష్ ఇండియాలో నివశిస్తుండగా, ఇక్కడ రెండు సంస్థలను ప్రారంభించినారు, అతని కుటుంబ భూములను గురించిన ఒక వ్యాజ్యములో పాల్గొన్నారు మరియు అతని కుటుంబ ఆదాయపు మదింపునకు సంబంధించిన ప్రొసీడింగ్ లలో ఆదాయపు పన్ను అధికారుల ముందు హాజరైనారు.

## తీర్పు:-

బ్రిటిష్ ఇండియా లో ఉన్న కుటుంబ వ్యవహారాల యొక్క నియంత్రణ మరియు నిర్వహణ కేంద్రపు ఉనికిని గురించి ఈ వాస్తవాలు నిర్ణయాత్మకముగా ఉండనక్కరలేదు కానీ ప్రస్తుత వివాదాంశానికి ఇవి

తప్పకుండా సంబంధం కలిగి ఉన్నాయి మరియు తన సహజ వ్యవహార పద్ధతి ప్రకారం **ఇండియా** లోని వ్యవహారాలను కూడా **కొలంబో** నుండి నియంత్రించడం జరుగుతున్నదని రుజువు చేసుకోవడానికి అవసరమైన సాక్ష్యాలను దాఖలు చేసుకోమని , మదింపుదారుని కోరినప్పటికీ , ఆ అవశ్యకమైన సాక్ష్యాలను దాఖలు చేయవలసిన బాధ్యతను అతడు నిర్వర్తించి ఉండకపోవడం వలన, సెక్షన్ 4 ఏ (బి) లోని మొదటి భాగం క్రింది సహజమైన పురోభావనకు ప్రభావము ఇవ్వవలసి ఉన్నది మరియు మదింపుదారుడుని వివాదాస్పద సంవత్సరములో బ్రిటిష్ ఇండియా నివాసిగానే భావించవలసి ఉంటుంది. అయినప్పటికీ , భవిష్యత్తు సంవత్సరాలలో సరైన సాక్ష్యాల ద్వారా , బ్రిటిష్ ఇండియా వెలుపలనే తన కుటుంబ వ్యవహారాల నియంత్రణ మరియు నిర్వహణ స్థానమును కలిగి ఉన్నట్లుగా రుజువు చేసుకోవడానికి మదింపుదారునునికి అవకాశం ఉన్నది.

**డి బీరే వర్సెస్ హోవే (5 పన్ను కేసులు. 198), స్వీడిష్ సెంట్రల్ రైల్వే కం. లిమిటెడ్ వర్సెస్ థాంప్సన్ (9 పన్ను కేసులు. 373) కేసులను సంప్రదించడమైనది.**

## అప్పీలేట్ న్యాయనిర్ణయాధికార పరిధి:సివిల్ అప్పీల్ నెం. XXXVIII/ 1949.

**ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యూనల్ భారత ఆదాయపు పన్ను చట్టములోని సెక్షన్ 66 (1) క్రింద చేసిన రెఫరెన్స్(రిఫరెన్స్ నెం.25/1946) లో తేదీ 22.08.1947న మద్రాస్‌లోని హైకోర్టు ఆఫ్ జ్యుడికేచర్ (గౌరవ ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయమూర్తి పతంజలి శాస్త్రి గారలు) ఇచ్చిన తీర్పు నుండి వచ్చిన అప్పీలు**

**అప్పీలుదారు తరపున కె. రాజా అయ్యర్ (వారితో పాటు కె. శ్రీనివాసన్).**

**ప్రతివాది తరపున ఎం.సి. సెతల్వాద్ (వారితో పాటు జి.ఎన్.జోషి,).**

**తేదీ 21.012.1950న గౌరవ న్యాయమూర్తి ఫజల్ అలీ గారిచే వెలువరించబడిన ఈ కోర్టు యొక్క తీర్పు:**

ఆదాయపు పన్ను సంవత్సరము 1942-43 నకు గాను అప్పీలుదారుని యొక్క మదింపునకు సంబందించి ఆదాయపు పన్ను చట్టములోని సెక్షన్ 66(1) క్రింద ఆదాయపు అప్పీలేట్ ట్రిబ్యూనల్ రిఫరెన్స్ చేసిన కేసులో మద్రాస్‌లోని హైకోర్టు ఆఫ్ జ్యుడికేచర్ ఇచ్చిన తీర్పు నుండి ఈ అప్పీలు వచ్చినది. హైకోర్టు పరిగణించిన న్యాయ సంబంధ ప్రశ్న ఈ క్రింది విధముగా ఉన్నది: --

"ఈ కేసు యొక్క పరిస్థితులలో , మదింపుదారుడు (ఒక హిందూ అవిభక్త కుటుంబం) ఆదాయపు పన్ను చట్టములోని సెక్షన్ 4ఏ (బి) క్రింద బ్రిటిష్ ఇండియా లో 'నివాసి' అయి ఉన్నారా? "

ఈ కేసులోని పరిస్థితులు క్లుప్తంగా ఈ క్రింది విధంగా ఉన్నాయి. అప్పీలుదారుడైన ఒక ఉమ్మడి హిందూ కుటుం బం యొక్క కర్త తన భార్య , కుమారుడు మరియు ముగ్గురు కుమార్తెలతో **సిలోన్**లో నివసిస్తున్నారు మరియు వారు ఆ దేశంలో ని స్థిర నివాసులుగా చెప్పబడియున్నారు. అతడు **కొలంబో**లో **జనరల్ ట్రేడింగ్ కార్పొరేషన్** అన్న పేరుతో వ్యాపారాన్ని కొనసాగిస్తున్నా రు మరియు అత డు బ్రిటిష్ ఇండియాలో ఒక ఇంటిని, కొన్ని స్థిరాస్తులను మరియు పెట్టుబడులను కలిగి యున్నారు. అతడు బ్రిటిష్ ఇండియాలోని విజయపురం మరియు నాగపట్నంలో ఉన్న రెండు సంస్థలలో వాటాలను కూడా కలిగియున్నారు. ప్రస్తుత మదింపునకు ఆధారమైన 1941-42 గణన సంవత్సరంలో, అప్పీలుదారుడు బ్రిటిష్ ఇండియా కు ఏడు సందర్భాలలో వచ్చి మొత్తం 101 రోజులపాటు బ్రిటిష్ ఇండియాలో నివసించినట్లుగానూ చెప్పబడుచున్నది. ఈ సమయములో అతడు ఏమి చేసినారు అన్నది గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులో క్రింద చెప్పబడిన పదాలలో సంక్షిప్త వివరణ చేయబడినది:-

"ఆ విధముగా నివశించినప్పుడు అతని కుటుంబ భూముల న్యాయ వ్యవహారాల విచారణ నిమిత్తము విచారణ కోర్టు మరియు అప్పీలు కోర్టుల యందు హాజరయ్యారు. తన కుటుంబ ఆదాయ మదింపునకు సంబంధించి కారైకుడి మరియు మద్రాస్‌లోని ఆదాయపు పన్ను అధికారుల ముందు హాజరై తన కుటుంబ ఆదాయ మదింపు నకు సంబంధించిన వ్యవహారములను చూసుకున్నారు. వీనిలో ఒక సందర్భములో, సంబంధిత అధికారి తో మాట్లాడి ఆదాయపు పన్ను చెల్లించడం కోసం గడువు పొడిగింపును పొందినారు ...."

ఆతడు తన వ్యవహారాల నిర్వహణ మరియు నియంత్రణ స్థానాన్ని **కొలంబోలో** కలిగి ఉన్నారని నిర్ధారించడానికి గాను సహాయపడగల అతని కొలంబోలోని వ్యాపా రాలకు సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాల యొక్క ఫైలును దాఖలు చేయకపోవడమూ, అతడు ఇండియాలో తేదీ 25.02.1942 న రెండు భాగస్వామ్య వ్యాపారాలను ప్రారంభించడమూ మరియు ఆ వ్యాపారాలను ప్రారంభించిన తరువాత అతడు కొంత కాలం ఇండియాలోనే ఉండిపోవడమూ , అన్నవి ఆదాయపన్ను అధికారులు ఆధారం ఉంచిన ఇతర వాస్తవాలు.

పై విధముగా చెప్పబడిన వాస్తవాలను బట్టి , ఆదాయపు పన్ను చట్టములోని సెక్షన్ 4 A(b) అన్వయము ప్రకారము అప్పీలుదారుడు (బ్రిటిష్ ఇండియా) నివాసి అనియు మరియు అందువలన అతడు విదేశ ఆదాయపు మదింపునకు కూడా జవాబుదారీ అవుతారనియు , ఆదాయపు పన్ను అధికారి మరియు ఆదాయపు పన్ను అసిస్టెంట్ కమిషనర్ నిర్ధారించినారు. కానీ, కేసు యొక్క పరిస్థితులను బట్టి అప్పీలుదారుడు బ్రిటిష్ ఇండియాలో ఉన్నప్పుడు ఏ విధమైన నిర్వహణ మరియు నియంత్రణ చర్యలను ఆచరించినట్లుగా నిర్ధారించలేము అందువలన అతడు బ్రిటిష్ ఇండియా వెలుపలి ఆదాయమునకు జవాబుదారీ కారు, అన్న వేరు విధమైన నిర్ధారణకు , ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ వచ్చినది.

గౌరవ ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయమూర్తి పతంజలి శాస్త్రి గార్ల తో కూడిన మద్రాస్ హైకోర్టు ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని అంగీకరించలేదు. అప్పీలుదారుని కుటుంబం యొక్క "నివాసము" అన్న ప్రశ్న గురించి నిర్ధారించడములో ట్రిబునల్ తనను తాను తప్పు దారి పట్టించుకొన్నదనియూ మరియు రుజువైన వాస్తవాల ద్వారా కుటుంబ వ్యవహారాల నియంత్రణ మరియు నిర్వహణ పూర్తిగా బ్రిటిష్ ఇండియా వెలుపలనే ఉన్నదని నిర్ధారించలేమనియు , దీని ఫలితముగా ఆదాయపు పన్ను చట్టము సెక్షన్ 4A(b) పరిధిలో కుటుంబం బ్రిటిష్ ఇండియా లోనే నివసిస్తున్నదని భావించాలనియూ , వారు (ధర్మాసనం) నిర్ధారణకు వచ్చినారు. ఈ అప్పీలులో అప్పీలుదారుడు హై కోర్టు తీర్పు యొక్క ప్రామాణికతను ప్రశ్నిస్తున్నారు:-

సెక్షన్ 4A (b) ఈ విధముగా ఉన్నది:-

"ఈ చట్టం కొరకు -

**ఒక హిందూ అవిభక్త కుటుంబం, సంస్థ లేదా ఏదైనా వ్యక్తుల సమూహాము యొక్క వ్యవహారముల నియంత్రణ మరియు నిర్వహణ పూర్తిగా బ్రిటీష్ ఇండియా వెలుపల నుండి జరిగితే తప్ప , వారు బ్రిటిష్ ఇండియా నివాసి యే అవుతారు."**

ఏ) వ్యక్తులు , బి) హిందూ అవిభక్త కుటుంబం , సంస్థ లేదా ఇతర వ్యక్తుల సమూహాము మరియు (సి) ఒక కంపెనీ యొక్క "నివాసము" పన్ను విధించగల భూభాగములలో ఉండడము గురించి సెక్షన్ 4 A వ్యవహరిస్తున్నదని గమనించవలసి ఉన్నది. ఈ కేసులన్నింటిలోనూ కొన్ని శోధనలు నిర్దేశింపబడినవి మరియు మనకు ప్రస్తుతము అవసరమైన శోధన సెక్షన్ 4ఏ (బి) లో నిర్దేశింపబడి ఉన్నది. ఈ నిర్దేశము చాలావరకూ ఇంగ్లండ్‌లో కార్పొరేషన్‌ల కు వర్తింపజేయబడే సూత్రాలపై

ఆధారపడినట్లుగా ఉన్నది. వాని (ఆ సూత్రాల) గురించి **డి బీర్స్** *వర్సెస్* **హోవే** **((1) 5 ట్యాక్స్ కేసు 198)** కేసులో **లార్డ్ లోరేబర్న్** చట్టము గురించి (ఈ క్రింది విధముగా) చెప్పియున్నారు:

"ఒక కంపెనీ భుజించడము లేదా నిద్రించడము చేయజాలదు, కానీ అది ఒక గృహాన్ని నిర్వహించి వ్యాపారము చేయగలదు. అందువలన మనము అది ఎక్కడ వాస్తవముగా గృహాన్ని నిర్వహిస్తున్నదీ మరియు వ్యాపారము నిర్వహిస్తున్నదీ అన్నది చూడగలగాలి...... ఇప్పటికీ 30 సంవత్సరముల క్రితము **జూట్ మిల్స్ వర్సెస్ నికల్సన్ మరియు ది సెస్నా సల్ఫర్ కంపెనీ వర్సెస్ నికల్సన్** కేసులో **చీఫ్ బారన్ కెల్లీ మరియు బారన్ హడిల్‌స్టన్** తీసుకున్న నిర్ణయంలో, ఎక్కడ ఒక కంపెనీ తన వాస్తవ వ్యాపారమును నిర్వహిస్తున్నదో అదియే ఆదాయపు పన్ను నిమిత్తము దాని యొక్క నివాసము అవుతుంది , అన్న సూత్రము ఇమిడి ఉన్నది. అప్పటి నుండి ఈ నిర్ధారణలే అమలులో ఉన్నవి. ఎక్కడ ప్రధాన నిర్వహణ మరియు నియంత్రణ ప్రభావవంతముగా ఉంటుందో అక్కడే వ్యాపారం నిజంగా కొనసాగింపబడినట్లు , అనడమే వాస్తవమైన సూత్రమని నేను భావిస్తాను".

"ఎక్కడ ప్రధాన నిర్వహణ మరియు నియంత్రణ ప్రభావవంతముగా ఉంటుందో" అన్న పదముల ద్వారా **లార్డ్ లోర్‌బర్న్** చెప్పదలచుకున్నదే ఆదాయపు పన్ను చట్టములో సెక్షన్ 4ఏ (బి) లో చెప్పబడియున్నదని స్పష్టమవుతున్నది.

ఈ అంశముపై సిద్ధాంతప్రతిపాదిక వ్యాఖ్యాలలో ఒకటి ఐన **స్వీడిష్ సెంట్రల్ రైల్వే కంపెనీ లిమిటెడ్ v. థాంప్సన్** కేసులో చాలా స్పష్టముగా వివరించబడిన మరియు ప్రస్తుతము **ఇంగ్లాండ్** లో చక్కగా స్థాపించబడిన సూత్రములు ( ఈ క్రింది విధముగా ఉన్నవి):-

(1) ఒక కంపెనీ వంటి కాల్పనిక "వ్యక్తి", విషయంలో నివాసం అనే భావన కంపెనీ లాగానే కృత్రిమం అవుతున్నది మరియు (దాని) అధిపతి , స్థానం మరియు కంపెనీ వ్యవహార నిర్దేశాధికారం ఎక్కడ వున్నవి అని అడిగి విశ్లేషణ చేయడము ద్వారా మాత్రమే దాని నివాస ప్రాంతము గురించి నిర్ధారించవచ్చును. ఆదాయపు చట్టములోని సెక్షన్ 4 A(బి) యొక్క అర్ధమును గురించి తాను వ్యవహరించిన ఈ క్రింద చెప్పబడిన సంగ్రహ విషయములో గౌరవ న్యాయమూర్తి **పతంజలి శాస్త్రి** గారు ఈ (పైన చెప్పబడిన ) పదముల యొక్క అర్ధమును చాలా స్పష్టముగా వివరించియున్నారు:-

"ప్రస్తుత సందర్భములో కొన్నిసార్లు "శిరస్సు మరియు మేధస్సు" గా పిలువబడే నియంత్రణ మరియు నిర్ధేశాధికారాన్ని **"నియంత్రణ మరియు నిర్వహణ"** సూచిస్తున్నది మరియు **"ఉండుట (situated) "** అనేది ఒక ప్రత్యేకమైన ప్రదేశము నుండి కొంత స్తిరత్వపు స్థాయితో అటువంటి అధికార నిర్వహణను సూచిస్తుండగా **"పూర్తిగా ( wholly)"** అనే పదము రెండు ప్రత్యేక మరియు వేర్వేరు ప్రదేశముల మధ్య ఆ అధికార స్థానము యొక్క విభజన జరిగే అవకాశాన్ని గుర్తిస్తున్నట్లుగా ఉన్నది"

ఒక వ్యాపారం యొక్క నియంత్రణ మరియు నిర్వహణ , ఒక వ్యక్తి లేదా వ్యక్తుల సమూహం చేతులో ఉండడం అనేది సామాన్య సూత్రము మరియు ఎక్క డి నుండి వ్యక్తి లేదా వ్యక్తుల సమూహం వ్యాపార నియంత్రణ లేదా నిర్ధేశన చేయడము జరిగుతున్నది అన్నది అడగవలసిన ప్రశ్న ఐ ఉన్నది.

(2) కేవలము ఒక ప్రదేశములోని కంపెనీ యొక్క కార్యకలాపము అక్కడ (దానికి) నివాసం కల్పించదు , ఇందుమూలముగా ఒక కంపెనీ ఒక ప్రదేశములో "నివశించవచ్చును " మరియు మరొక ప్రదేశములో వ్యాపారములో అధిక భాగాన్ని చేస్తుండవచ్చును.

(3) ఒక కంపెనీ యొక్క ప్రధానమైన నిర్వహణ మరియు నియంత్రణ విభజించబడవచ్చును మరియు అది ఒక దాని కంటే ఎక్కువ ప్రదేశ ములలో గృహమును నిర్వహించవచ్చును మరియు వ్యాపారం చేయవచ్చును మరియు అట్లైనప్పుడు అది, ఒక దాని కంటే ఎక్కువ నివాసములను కలిగి ఉంటుంది.

(4) రెండు నివాసములు ఉన్నప్పుడు , రెండు ప్రధాన నిర్వహణ కేంద్రాలు ఉన్నదనడము వాస్తవము అనడానికి కంపెనీ యొక్క ఉనికికి ఆధారభూతమైన కీలక వ్యవస్థాపిత కార్యకలాపాలు కొన్ని అయినా , ఆ రెండు ప్రదేశముల నుండి అది జరుపుతున్నట్లుగా చూపడమనేది అవసరం.

చట్టములోని సెక్షన్ 4 A(బి ) యొక్క సక్రమ అన్వయము కోసము ఈ సూత్రములన్నిటిని దృష్టిలో ఉంచుకోవలసి ఉన్నది. ఈ నిర్ధేశములో ఉపయోగింపబడిన పదములు స్పష్టీకరించేది , **మొదటగా**, సాధారణముగా ఒక హిందూ అవిభక్త కుటుంబము పన్ను విధింపు వర్తించే భూ భాగములో నివాసము ఏర్పరుచుకుంటుంది, కానీ ఈ నిర్దేశన రెండవ భాగములోనికి కేసు తేబడినప్పుడు ఈ పురోభావన దానికి వర్తించదు. **రెండవది**, **"కార్యకలాపములు"** అనే పదానికి అర్ధం , ఆదాయపు పన్ను చట్టమునకు సంబంధించిన వ్యవహారములు మరియు ఆదాయమునకు కొంతైనా సంబంధము కలిగినవి అని మేము భావిస్తున్నాము. **మూడవది**, కేసు **మినహాయింపు**లోనికి తీసుకునిరావడం కోసం , మనము అడగవలసినది, కుటుంబము యొక్క వ్యవహారముల నిర్ధేశము మరియు నియంత్రణాకేంద్రము బ్రిటిష్ ఇండియా లోపల ఉన్నదా లేదా వెలుపల ఉన్నదా అని , **చివరగా** **"పూర్తిగా (wholly)"** అనే పదము ఒక హిందూ అవిభక్త కుటుంబము కార్పొరేషన్ మాదిరిగానే ఒకదాని కంటే ఎక్కువ "నివాసము" లను కలిగి ఉండవచ్చునని సూచిస్తున్నది.

ఈ సూత్రములను ప్రస్తుత కేసునకు వర్తింప చేసినప్పుడు ఫలితము ఏమిటి అన్నది మరియు ఈ కేసులో మదింపుదారుని కుటుంబము యొక్క వ్యవహారముల నియంత్రణ మరియు నిర్వహణ కేద్రము విభజింపబడినట్లుగా చూపబడినదని నిర్ధారించవచ్చునా అన్నది ప్రస్తుతము తలెత్తే ప్రశ్న.

కేవలము మదింపుదారునికి అతని తల్లి నివశిస్తున్న **కనదుకథన్** లో ఒక గృహము ఉన్నందువలన అది అతని కుటుంబ వ్యవహారాల నియంత్రణ మరియు నిర్వహణ కేంద్రముగా భావించబడజాలదు.

ప్రస్తుత కేసు యొక్క పరిస్థితులలో , ఒక ప్రత్యేక సంవత్సరములో మదింపుదారుడు బ్రిటిష్ ఇండియా లో 101 రోజులు నివశించినారు అన్న విషయానికి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడానికి మొగ్గు చూపజాలము. అతడు తన కుటుంబ ఆస్తికి సంబంధించిన వ్యాజ్యములలోనూ మరియు ఆదాయపు పన్ను వ్యవహారములలోని ఆసక్తి కలిగి యున్నారన్న విషయములో సందేహము లేదు. మరియు కేవలము వీనిలో పాల్గొనడానికి అతడు ఇండియా కు వస్తుండడం వలన , అతని కుటుంబ వ్యవహారాల నియంత్రణ మరియు నిర్వహణ కేంద్రాన్ని మార్చుకున్నారనలేము లేదా అట్టి నియంత్రణ మరియు నిర్వహణ కోసం రెండవ కేంద్రాన్ని ప్రారంభించినారు అని కూడా అనలేము. కేవలము "కార్యకలాపము" నివాసమునకు ప్రమాణము కానందువలన , (పై) వ్యాఖ్య రెండు భాగస్వామ్య వ్యాపారములను ప్రారంభించడమునకు కూడా వర్తిస్తుంది. కేవలము సంబంధిత సంవత్సరములో మదింపుదారుడు తన కుటుంబ వ్యవహారములను చూసుకొనడం కోసం బ్రిటిష్ ఇండియా కు వచ్చి ఉండినందువలన , అతడు సెక్షన్ 4A(b) పరిధిలోని వచ్చినాడన్న అభిప్రాయానికి రావడములో గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు ఈ నిర్దేశము(Section4A(b)) యొక్క అన్వయమును కొంత సంకుచిత దృష్టితో పరిగణించినట్లుగా ఉన్నది. అదీ కాక ఆదాయపు పన్ను అప్పీలేట్ కమిషనర్ తేదీ 24.02.1944 నాటి , తన ఉత్తర్వులోని క్రింద ఉదహరించబడిన సంగ్రహ విషయము ద్వారా ఈ కేసును గూర్చి సరైన అవగాహనకు వచ్చినట్లు మాకు తెలుస్తున్నది:-

"గణన సమయము (తేదీ 12.04.1942 తో ముగియుచున్న సంవత్సరము) లో ఎక్కువ భాగము అప్పీలుదారుడు **బర్మా మరియు సైగాన్** లోని వ్యాపారములను నియంత్రిస్తుండినారు మరియు ఆ విధమైన నియంత్రణ **కొలంబో** నుండి చేసినారు అన్న దానికి సాక్ష్యము లేదు. బ్రిటిష్ ఇండియా లోని కార్యకలాపములను ఒక అధికారం పొందని గుమాస్తా చూసుకుంటుండినా కానీ , **కొలంబో** నుండి ఆ వ్యవహారముల గురించి ఏ సూచనలనైనా ఇచ్చినట్లుగా చూపడానికి గాను , ఏ విధమైన ఉత్తర

ప్రత్యుత్తరములను గాని మరెవిధమైన సాక్ష్యాలను గాని దాఖలు చేసి ఉండలేదు . అందువలన అప్పీలుదారుడు బ్రిటిష్ ఇండియా కు వచ్చినప్పుడే ఈ వ్యవహారములను గురించి తానే చూసుకుంటూ , తగిన సూచనల ద్వారా నియంత్రిస్తున్నారన్న పురోభావనకు రావలసి ఉన్నది......... బ్రిటిష్ ఇండియా లో కుటుంబ వ్యవహారములు ఉన్నవని ఒప్పుదల అయినది. ఈ కేసులో **కొలంబో** నుండి మాత్రమే అటువంటి వ్యవహారముల నిర్వహణ మరియు నియంత్రణ చేయబడినదని కచ్చితముగా రుజువు చేయబడినదా ? ఇంతకుముందు నేను చెప్పిన కారణముల వలన అది రుజువు కాబడలేదు అని చెప్పవలసి ఉన్నది."

సెక్షన్ 4 A(b) లోని ఉత్తరభాగములో చెప్పబడిన **మినహాయింపు** లోనికి తన కేసు వస్తుందని చూపగల వాస్తవాలను రుజువు చేసుకునే బాధ్యత మదింపుదారునిదే అనడములో సందేహము లేదు. తన కుటుంబ వ్యవహారాల నియంత్రణ కేంద్రము పూర్తిగా పన్ను విధింపు భూ భాగాల వెలుపలనే ఉన్నదని చూపగల సాక్ష్యాలను దాఖలు చేయమని అప్పీలుదారుని కోరడమైనది , కానీ ఆదాయపు పన్ను అసిస్టెంట్ కమిషనర్ ఉదహరించిన ఉత్తరప్రత్త్యుత్తరములు గానీ మరియు మామూలుగా ఇండియాలోని కార్యకలాపములను **కొలంబో** నుండి నియంత్రిస్తున్నట్లుగా చూపగలగడానికి అవసరమైన ముఖ్య సాక్ష్యములను గానీ దాఖలు చేసి ఉండలేదు. అందువలన పరిస్థితి ఈ విధముగా ఉన్నది. ఒకవైపు , మదింపుదారుని కుటుంబము యొక్క వ్యవహారముల నియంత్రణ మరియు నిర్వహణ చేసే (ఆ కుటుంబపు) యజమాని మరియు కర్త కొలంబోలో నివశించడము మరియు ఆ కుటుంబము **సిలోన్**లో స్థిర నివాసం కలిగి ఉన్నారనేది మన ముందు ఉన్న వాస్తవము. మరోవైపు, బ్రిటీష్ ఇండియాలో కర్త యే నిర్వహించిన కొన్ని కార్యకలాపాలే , ఒకదాని కంటే ఎక్కువ కుటుంబ వ్యవహార నియంత్రణాకేంద్రాలు ఉన్నాయని నిష్కర్షగా చూపలేకపోయినా , అవి ప్రస్తుత వివాదాంశానికి ఏ మాత్రం అసంగతము కాకపోవడము వలన , దాని నిర్దేశానికి పూర్తిగా (అవి) పరిగణించబడజాలవు అనలేము. ఈ పరిస్థితులలో, పైన ఉదహరించిన అవసరమైన సాక్ష్యాలు లేకపోవడము వలన , **మినహాయింపు** లోనికి

తన కేసు వస్తుందని చూపగల వాస్తవాలను రుజువు చేయవలసిన బాధ్యతను మదింపుదారుడు నిర్వహించలేదు మరియు సహజ పురోభావనకు ప్రభావము ఇవ్వవలసి ఉంటుంది అన్న అసిస్టెంట్ కమీషనర్ యొక్క అభిప్రాయము న్యాయమైన నిర్ధారణగానే అనిపిస్తున్నది. దీని దృష్ట్యా , ఈ అప్పీలు ఖర్చులతో త్రోసిపుచ్చబడవలసి యున్నది, కానీ ఈ కేసు ప్రధానముగా రుజువు చేసే బాధ్యత అన్న ప్రశ్న పై ఆధారపడి నిర్ధారించబడి ఉన్నందున , ఈ అప్పీలులోని నిర్ణయము ఈ కేసుకు సంబంధించిన గణన సంవత్సరమునకు మాత్రమే పరిమితము చేయవలసి ఉన్నది , మరియు భవిష్యత్ సంవత్సరాలలో తన కుటుంబ వ్యవహారాల నియంత్రణ మరియు నిర్వహణ కేంద్రము పూర్తిగా బ్రిటీష్ ఇండియా వెలుపల ఉన్నదని సరైన సా క్ష్యాధారాలతో రుజువు చేసుకోవడానికి అప్పీలుదారునకు అవకాశం ఉంటుందని మేము చెప్పదలచుకున్నాము.

**న్యాయమూర్తి ముఖర్జీయ** – నా గౌరవ సోదరుడు న్యాయమూర్తి ఫజల్ అలీ గారి యొక్క సహేతుకత మరియు నిర్ధారణల రెండింటితోను నేను ఏకీభవిస్తున్నాను.

**న్యాయమూర్తి చంద్రశేఖర అయ్యర్** – నా యొక్క గౌరవ సోదరుడు న్యాయమూర్తి ఫజల్ అలీ గారి తీర్పుతో నేను ఏకీభవిస్తున్నాను.

**అప్పీల్ త్రోసిపుచ్చబడినది.**

**అప్పీలుదారు తరపున : ఎం.ఎస్. కే. శాస్త్రి.**

**ప్రతివాదికి తరపున: పి.ఏ. మెహతా.**